ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
మంగళవారం | 07 మే, 2024 | పేజీలు : 5



ఊపందుకున్న ఎంఎల్‌సి నామినేషన్లు 2లో

# కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే మెరుగైన అభివృద్ధి

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



మెయిన్‌లో...

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం



## రైతులు అధైర్యపడొద్దు
## జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్

ప్రజా పక్షం/ సూర్యాపేట(ఆత్మకూ(ఎస్): అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, రైతులు అధైర్యపడోద్దని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. సోమవారం మండలంలోని పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలును నిర్వహకులు వేగవంతం చేయాలని సూచించారు. అకాల వర్షాలకు దాన్యం తడవకుండా ముందస్తుగా తార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. రైతులు తమ దాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాగింగ్ చేసిన మిల్లులకు వెంటనే పంపించాలని, మిల్లర్లు ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలన్నారు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల ద్వారా 31,335 మంది రైతుల నుండి 1,84,485.000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాలో రూ. 225 కోట్లు జమ చేశామన్నారు. అన్ని కేంద్రాల్లో మండల స్థాయి అధికారులు, ప్రత్యేక అధికారులు పరిశీలన చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో పాత సంచులు ఉండే తిరిగి పంపించి కొత్త సంచులను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వినోద్ కుమార్, పిఎసిఎస్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులు అప్రమత్తత

## జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : పార్లమెంట్ ఎన్నికలు పూర్తి అయ్యే వరకు పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కోదాడ, హుజూర్ నియోజకవర్గాల పరిధిల ఎన్నికల రూట్ మొబైల్స్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రజలు గుంపులు గుంపులుగా ఉండగా చూడాలని, పోలింగ్ కేంద్రాలపై పోలీస్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల సామాగ్రి స్ట్రాంగ్ రూం నుండి కేంద్రాలకు తరలించడం నుండి ఎన్నికలు ముగిసి తిరిగి స్ట్రాంగ్ రూంకు చేర్చే వరకు రూట్ మొబైల్స్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ సమావేశంలో అదనపు ఎస్‌పి నాగేశ్వర్ రావు, కోదాడ డిఎస్‌పి శ్రీధర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచీ ఇన్ స్పెక్టర్ వీర రాఘవులు, సిఐలు రజితరెడ్డి, చరమంద రాజు, ఎన్నికల సిబ్బంది, టెక్నికల్ టీం సభ్యులు, రూట్ మొబైల్స్ సిబ్బంది తదితరులు ఉన్నారు. అనంతరం జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో పోలీస్ సిబ్బందికి అనుబంధంగా ఉన్న సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ సిబ్బంది, తమిళనాడు, అరుణచల్ ప్రదేశ్ రాష్ట్రాల పోలీసులు విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలీస్, సైనిక అధికారులతో జిల్లాలోని పరిస్థితులను ఎస్‌పి రాహుల్ హెగ్డే వివరించారు.

### ప్రజావాణిలో 8 ఫిర్యాదుల స్వీకరణ

ప్రయాణ సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అపరిచితులను నమ్మి బ్యాగులు, సంచులు ఇవ్వొద్దని జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 8 ఫిర్యాదులను స్వీకరించారు. బాదితులకు భరోసా కల్పించేలా పోలీస్ అధికారులు సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులతో మాట్లాడారు.



కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలి 2లో



పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు ఇబ్బందులు కలుగవద్దు 5లో

## మల్లేష్ గెలుపుకై మాజీ ఎంఎల్ఎ ప్రచారం



ప్రజాపక్షం / రామన్నపేట : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గెలుపుకై సోమవారం పట్టణంలో, జనం పెల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దా నాలతో అధికారంలోకి వచ్చిన ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఎన్ని కల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పోతరాజు సాయి, మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, నాయకులు కన్నెబోయిన బలరాం, బందెల రాములు, నీలా దయాకర్, కంభంపాటి శ్రీనివాస్, బొక్క మాధవ రెడ్డి, ఎంపీటీసీలు గొరిగె నరసింహ, వేమవరం సుధీర్‌బాబు, ఎండి.ఆమీర్, సాల్వేరు అశోక్, చాంద్, జడ సంతోష్, మిర్యాల మల్లేశం, లవణం రాము, శివ, అల్లయ్య, లక్ష్మణ్, అమరేందర్‌రెడ్డి, బాసాని రాజు, గాలి రాము, ఎండి.రెహమాన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే.. సంస్థ అభివృద్ధి



ప్రజాపక్షం / మిర్యాలగూడ : ఉద్యోగులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమర్ధవంతమైన విధులు నిర్వహించడంతోపాటు సంస్థ నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేస్తారని డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్ అన్నారు. ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు సోమవారం పలువురు వైద్యులతో 450 మంది ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యుల సూచ నలు పాటించి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల న్నారు. ఉద్యోగులు బాగుంటేనే ఆర్టీసీ కుటుంబం అభివృద్ధిపథంలో పయనిస్తుందన్నారు. కార్యక్ర మంలో వైద్యులు, సీఐ భారతిభాయ్, యాదగిరి, సిబ్బంది పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



ప్రజాపక్షం/ హాలియా : నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలిపే లక్ష్యంగా పనిచేయాలని మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, సాగర్ ఎంఎల్ఎ కుందూరు జైవీర్ రెడ్డి లు అన్నారు. సోమవారం జరిగిన ప్రచారంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జానారెడ్డి, జైవీర్ రెడ్డిలు మాట్లాడుతూ నల్లగొండ కాంగ్రెస్ పార్టీ పార్ల మెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు సూచిం చారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బాబుద్దీన్, శ్రీను ఉన్నారు. వీరితోపాటు ఈ కార్యక్రమంలో మలిగిరెడ్డి లింగారెడ్డి, తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, వెంపటి శ్రీనివాస్, సుధాకర్, ఆంజనేయులు, శేఖర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఊపందుకున్న ఎంఎల్‌సి నామినేషన్లు



ప్రజాపక్షం/నల్లగొండ : పట్టభద్రుల ఎంఎల్‌సి ఉప ఎన్నికకు నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుంది. గత ఐదు రోజుల నుంచి మందకొడిగా సాగిన నామినేషన్ ప్రక్రియ సోమవారం నామినేషన్లు ఊపందుకున్నాయి. రాజకీయ పార్టీల నుంచి కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న పార్టీ కార్యకర్తలు, పట్టభద్రులతో కలిసి ర్యాలీగా వచ్చి గత మంగళవారం నామినేషన్ వేశారు. సోమవారం బిఆర్ఎస్ నుంచి అనుగుల రాకేష్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించడంతో ఆయన నామినేషన్ వేశారు. అయితే బిజెపి, బిఎస్‌పి నుంచి ఇంతవరకు ఆ పార్టీల అభ్యర్థులను ప్రకటించలేదు. పట్టభద్రుల ఎంఎల్‌సి ఉప ఎన్నికకు మాత్రం స్వతంత్ర అభ్యర్థుల నుండే అధిక సంఖ్యలో నామినేషన్లు రావడం జరుగుతుంది. నామినే షన్ ప్రారంభమై 5వ రోజు ఒకేసారి 13 మంది అభ్య ర్థులు 16 నామినేషన్ సెట్లను దాఖలు చేశారు. అందులో టిడిపి నుండి ముంద్ర మల్లిఖార్జున్ రావు, ధర్మ సమాజ్ పార్టీ నుండి బరిగెల దుర్గాప్రసాద్ మహ రాజ్, నేషనల్ నవక్రాంతి పార్టీ నుండి కర్నె రవి, స్వతంత్ర అభ్యర్థులు పులిపాక సుజాత, చీదల్ల వెంకట సాంబశివరావు, చీదల్ల ఉమామహేశ్వరి, తాడిశెట్టి క్రాంతి కుమార్, అయితగోని రాఘవేంద్ర, బక్క జడ్సన్, బుగ్గ శ్రీకాంత్, పాలకూరి అశోక్, దేశగాని సాంబశివ రావులు తమ నామినేషన్ పత్రాలను ములుగు రెవెన్యూ అదనపు కలెక్టర్, పట్టభద్రుల నియోజకవర్గం అసి స్టెంట్ రిటర్నింగ్ అధికారి సిహెచ్ మహేందర్ జి కి సమర్పించారు.

# కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలి



ప్రజాపక్షం/మర్రిగూడ : రాహుల్ గాంధీని దేశ ప్రధా నిని చేయడమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కష్ట పడి పని చేయాలని మునుగోడు ఎంఎల్ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. భువ నగిరి పార్లమెంటు కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి గెలుపు కోరుతూ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బూత్ స్థాయి కార్యకర్తల సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భువనగిరి కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి టికెట్ కేటాయించిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తన ఇంటికి వచ్చి కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించే బాధ్యత నీదేనని తనతో హామీ తీసుకున్నాడని తెలిపారు. నా బలగం , బలం కార్యకర్తలేనని సిఎం రేవంత్‌రెడ్డి నమ్మకాన్ని మనమందరము సమన్వ యతో కష్టపడి గడప గడపకు తిరిగి హామీని నిలబెట్టా లని కార్యకర్తలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రంలో ఉన్న బిజెపి పడగొట్టేందుకు ప్రయత్నాలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో 14 ఎంపి స్థానాలు కాంగ్రెస్ గెలిస్తే ఎలా పడగొడతారు చూద్దామన్నారు. రాష్ట్రములో బెల్ట్ షాపులు నడుస్తున్న మన మునుగోడు లో మాత్రము ఏ ఒక్క బెల్టు షాపు నడవనీయకుండా తాను మాత్రమే కట్టడి చేశానని తెలిపారు. కార్యకర్తలు నుండి ఉదయము, సాయంత్రము రెండు గంటలు గడప గడపకు ప్రచారం చేయాలని కోరారు. ఈ సమా వేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రామదాస్ శ్రీని వాస్, సిపిఐ మండల కార్యదర్శి ఈదుల బిక్షం రెడ్డి, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీంద ర్రావు, నాయకులు వెంకటంపేట బాలయ్య, మాస నీలిమ చంద్రశేఖర్, ఈద రాములు, వీరమల్ల లోకేష్ గౌడ్, మేకల జగన్ రెడ్డి, మహిళా నాయకురాలు దీపిక తదితరులు పాల్గొన్నారు.

# హామీలను అమలు చేయకుండా.. కాలయాపన



ప్రజాపక్షం/గుండాల : ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ కాలయాపన చేస్తుందని ఆలేరు మాజీ ఎంఎల్ఎ బూడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు. భువనగిరి పార్ల మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అబ ద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రజలను నిండా ముంచిందని విమర్శించారు. అధికారంలోకి రాకముందు ఎన్నికల హామీలలో 400లకు పైగా హామీ లను ఇచ్చి ఏ ఒక్కటి నెరవేర్చలేదని నేడు పార్లమెంట్ ఎన్నికల్లో మళ్ళీ అదే హామీలను దేశంలో అధికారం లోకి రాగానే చేస్తామని అబద్దపు హామీలను ఇస్తుందని ఈ అబద్దపు హామీలను ప్రజలు ఎవరు నమ్మరని అన్నారు. ఆరు గ్యారంటీలు అని చెబుతూ మహిళలకు ఇస్తామన్న 2500లు, పెన్షన్లను నేటికి అమలు చేయలే దని, రైతులకు 500 బోనస్, రుణమాఫీ జాడలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో అంధకారం నెలకొందని ముందు మరెన్ని కరువు చూడాల్సి వస్తుందో అని అన్నారు. బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ బయటకు రాగానే రాష్ట్రంలో మార్పు వచ్చిందని, రాష్ట్రంలో 10కి పైగా ఎంపి స్థానాలను బిఆర్ఎస్ పార్టీ గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ సీట్లు రాకుంటే సిఎం రేవంత్‌రెడ్డికి పదవి గండం ఉన్నదన్నారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ భువనగిరి ఎంపి అభ్యర్థి క్యామ మల్లేష్ కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## చెయ్యి గుర్తుకు ఓటేయాలని మహిళల ప్రచారం



ప్రజాపక్షం/నార్కట్‌పల్లి : భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకు నార్కట్‌పల్లి పట్టణంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో ఓటర్లు ఏ విధంగా ఓటు హక్కు వినియోగించుకోవాలో మహిళా కాంగ్రెస్ సీనియర్లు మహిళ నాయకురాలు వివరిం చారు. ఈవీఎం మెషిన్ లో కాంగ్రెస్ పార్టీ కి చెందిన చెయ్యి గుర్తు ఉన్న నెంబర్ ను చుపిస్తూ ఓటు వేసే విధా నమును వృద్ధులకు అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమం లో నార్కట్ పల్లి మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి, పార్టీ సీనియర్ నాయకులు రాధారపు విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నష్టాన్ని పరిశీలించిన ఎంఎల్ఎ



ప్రజాపక్షం/అడ్డగూడూరు : మండలంలోని మానాయికుంట గ్రామానికి చెందిన మేడబోయిన లింగయ్య కోళ్ల ఫామ్ ఆదివారం సాయంత్రం వచ్చిన ఈదురు గాలులకు కోళ్ల ఫామ్ రేకులు లేచి పోయి వారికి రూ.10 లక్షల వరకు నష్టం జరిగింది. విషయం తెలుసుకున్న స్థానిక తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు సోమవారం వారి కోళ్ల ఫారం షెడ్డును పరిశీలించి కుటుంబాన్ని పరామర్శించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



ప్రజాపక్షం/శాలిగౌరారం : శాలిగౌరారం మండల పరిధిలోని ఊట్కూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల సీనియర్ నాయ కులు కప్పల సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి వేముల అబ్బయ్య, మాజీ వార్డ్ మెంబర్లు గుండ్ల సైదులు, యంపల్ల సంజీవరెడ్డి, కప్పల వెంకన్న, మేడిపల్లి అంజయ్య, వేముల నరసింహ, బొడ్డు గంగయ్య తదితరులు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, ఊట్కూరు గ్రామ శాఖ అధ్యక్షుడు కుర్ర లింగయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాకాల సతీష్, దేవనబోయిన సైదులు, రంగు రాములు, పగిడి రామలింగయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ వేముల సాయి కుమార్ తదితరులు పాల్గొ న్నారు.

## వామపక్షాలు బలపరిచిన రఘువీర్‌రెడ్డిని గెలిపించాలి



ప్రజా పక్షం/చివ్వెంల : వామపక్షాలు బలపరిచిన నల్గొండ పార్ల మెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సిపిఐ మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాము పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహిం చిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాటా డారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మతోన్మాద బిజెపికి ప్రభుత్వం ఓడించాలన్నారు. మేము ఇద్దరం మాకు ఇద్దరు అనే నినాదంతో అదాని, అంబానీల కార్పోరేట్ సంస్థలకు దేశ సంప దను దోచిపెట్టారన్నారు. అవకాశవాద రాజకీయాలు చేస్తున్న బిజెపి, బిఆర్ఎస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధిచెప్పి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు ఖమ్మంపాటి అంతయ్య, రేగటి లింగయ్య, పొదిల లింగయ్య, ఐదరాజు లింగయ్య, రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు సహకరించాలి

ప్రజాపక్షం/గరిడేపల్లి : పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావర ణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని ఎస్ఐ ఈట సైదులు అన్నారు.సోమవారం మండలంలోని పోనుగోడుతో పాటు పలు గ్రామాల్లో కేంద్ర బలగాలతో, పోలీసులతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సైదులు మాట్లాడుతూ ఎన్నికల సమ యంలో అల్లరి మూకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ 2 చలిగంటి నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లేష్‌ను గెలిపించాలి



ప్రజాపక్షం/బీబీనగర్ : బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి క్యామ మల్లేష్‌ను భువనగిరి పార్లమెంట్ నుండి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, రైతు సంఘం మండల మాజీ కన్వీనర్ బొక్క జైపాల్ రెడ్డి కోరారు. సోమవారం మండలంలోని రావిపహడ్, ముగ్దుంపల్లి, రహీంఖాన్ గూడెం, రాఘవపురం, రుద్రవెల్లి, పల్లెగూడెం, జంపల్లి, పెద్ద పలుగు తండా గ్రామాలలో ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గాదె నరేందర్ రెడ్డి, ఆకుల ప్రభాకర్ రావు, మాజీ వైస్ ఎంపీపీ గొంతం లింగయ్య గౌడ్, ఎంపిటిసిల పురం మండల అధ్యక్షులు గోర్యంటి భానుచందర్, మాజీ సర్పంచులు మంచాల రవికుమార్, ఒగ్గు పాండు, నాయకులు పంజాల సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో మృతి.. కుటుంబానికి పరామర్శ



ప్రజాపక్షం/అడ్డగూడూరు : మండలంలోని కోటమర్తి గ్రామంలో ఆదివారం సాయంత్రం పిడుగుపాటుతో చిప్పలపల్లి బాలమల్లు మరణించగా అది తెలుసుకున్న స్థానిక తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు వారి కుటుంబాన్ని పరామర్శించారు.

## బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానా

ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం : బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం జరిమానా విధించారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం మర్రిబావి తండాకు చెందిన మెగావత్ సుజాత, పొర్లగడ్డ తండాకు చెందిన ఆంగోతు ధూద్యా, మూడవత్ బుజ్జిలు ముగ్గురు ఎక్సైజ్ శాఖ బైండోవర్ నిబంధనలను తిరిగి ఉల్లంఘించడంతో ఒక్కొక్కరికి సోమవారం రూ.50 వేల జరిమానా విధించి, వసూలు చేసినట్లు రామన్నపేట ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బాలాజీ ఓ ప్రకటనలో తెలిపారు.

# జీతాలు రాకుంటే జీవనం గడిచేదెలా?



ప్రజాపక్షం/వేములపల్లి : 10 నెలలుగా జీతాలు రాకుంటే జీవనం గడిచేదెలా అని ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ వేములపల్లి మండల నాయకులు పాల్వాయి సైదులు అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని రావులపెంట, వేములపల్లి, కామపెల్లి ,మంగాపురం, అన్నపురెడ్డిగూడెం, లక్ష్మీదేవి గూడెం, బుగ్గబాయి గుండం, సల్కునూరు, తిమ్మారెడ్డి గూడెం, గ్రామాలకు చెందిన గ్రామ పంచాయతీ ఉద్యోగులకు మూడు నుంచి పది నెలలుగా జీతాలు ఇవ్వకపోతే పని చేయడం ఎలా అని కుటుంబం ఎలా గడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు జీతం రావడం లేదని తాము పనిచేసే గ్రామ పంచాయతీకార్యదర్శులను పలుసార్లు అడిగిన ప్రయోజనం లేకపోవడంతో ఉన్నతాధికారులకు తమ గోడును విన్నవించుకోవడం కోసం గత నెల 29వ తారీఖున మండల అధికారి కి జీతాలు ఇప్పించమని మెమొరాండం ఇచ్చి తమ గోడు విన్నవించుకున్నప్పటికీ ప్రయోజనం లేకపోగా కార్మికుల పట్ల కార్యదర్శుల తీరు ఇబ్బందిగా మారిందన్నారు. మ మమ్ముల కాదని మండలాధికారి కి దగ్గరికి ఎలా వెళ్లారని కక్ష సాధింపు ధోరణి పెరగడం పట్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఈ కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడంతో కుటుంబ పరిస్థితి భారంగా మారిందని జీతాలు ఇవ్వకపోతే చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలే దిక్కని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సతీష్, వెంకన్న, బ్రహ్మచారి, పరిపూర్ణాచారి, రవి, రామయ్య, నగేష్, ఆనందం లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు బిఆర్ఎస్‌నే కోరుకుంటున్నారు : మాజీ ఎంఎల్ఎ




ప్రజాపక్షం/మోటకొండూరు : తెలంగాణ రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ పార్టీనే కోరుకుంటున్నారని, రాబోయే ఎన్నికలలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి క్యామ మల్లేష్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి అన్నారు. ఆమె సోమవారం మోటకొండూర్ మండలంలోని చాడ, కాటేపల్లి, చందేపల్లి యమ్.పి.టి.సి పరిధిలోని వివిధ గ్రామాలలో పార్లమెంట్ బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోరకు ముత్తిరెడ్డిగూడెంలో ఏర్పాటుచేసిన ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను విస్మరించిందని, ప్రజలు బిఆర్ఎస్ వైపే చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్, మదర్ డైరి చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త గుజ్జ యుగేందర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు బొట్ల యాదగిరి, సీనియర్ నాయకులు పైళ్ళ సత్యనారాయణ రెడ్డి, దూదిపాల రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు ఆడెపు విజయ, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, వేముల పాండు, మంత్రి రాజు, మాజీ యమ్.పి.టి.సి ఏనుగు అంజిరెడ్డి, వివిధ గ్రామాల యమ్.పి.టి.సిలు, మాజీ సర్పంచులు, సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, యువజన మరియు విద్యార్థి విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నివర్గాలకు మేలు కోసం బిఆర్ఎస్, బిజెపిలను ఓడించాలి



ప్రజాపక్షం/అనంతగిరి : అన్ని వర్గాలకు మేలు జరగాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపిలను ఓడించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వర రావు ప్రజలను కోరారు. సోమవారం మండలంలోని అమీనాబాద్ గ్రామంలో మిత్రపక్షాలు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కాంగ్రెస్ సాధ్యమన్నారు.గత ప్రభుత్వాలు అణగారిన, బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టలేదని విమర్శించారు.కేంద్రంలో మోదీ రిజర్వేషన్లు అణగదొక్కాలని చూస్తున్నారని తెలిపారు. నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, ముత్యాలు, సత్యనారాయణ, సూర్యనారాయణ, శ్రీనివాసరావు, వీరయ్య, భిక్షమయ్య, వెంకటేశ్వర్లు, గోపాలకృష్ణ, శ్రీనివాసరావు, లక్ష్మీ పాల్గొన్నారు.

## కృష్ణారెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం

ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ : నల్లగొండ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం మండలంలోని అమరవరం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి మాట్లాడుతూ అమలు సాధ్యం కానీ హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఐదునెలలు పూర్తయిన పరిపాలన గాలికివదిలి ప్రతిపక్ష పార్టీలను తిట్టడం పనిగా పెట్టుకుందన్నారు. ప్రజలకు తాగునీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నార్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుజాతఅంజిరెడ్డి ,మాజీ పిఏసిఎస్ చైర్మన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాపక్షం/కోదాడ : జాతీయ రహదారిపై ఇటీవల కాలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చిమిర్యాల గ్రామానికి చెందిన జిల్లా శ్రీకాంత్ కుటుంబాన్ని గపూర్ మేస్త్రీ సోమవారం వల్లపుదాసు సురేష్ యూత్ ఆధ్వర్యంలో పరామర్శించారు.బాధిత కుటుంబానికి రూ.25వేల ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబానికి బాసటగా నిలచారు.భవిష్యత్తులో బాధిత కుటుంబానికి అండగా నిలబడుతానని వాగ్దానం చేశారు. చిమిర్యాల కాలనీ నిరుపేదలకు భవిష్యత్తులో కూడా సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు.కాగా గపూర్ కరోనా సమయంలో చిమిర్యాల గ్రామానికి చెందిన వంద క్వింటాల బియ్యం, నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జానకి, నెల్లూరు నాగేశ్వరరావు, రావూరి రాజేంద్ర, రాయల ఉపేంద్ర, అశ్రఫ్, వంకాయలపాటి మోహన్‌రావు, నల్లపాటి మల్లిఖార్జున్‌రావు పాల్గొన్నారు.

## కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం

ప్రజాపక్షం/ రామన్నపేట : భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ పట్టణంలో మాజీ సర్పంచ్ శిరీషపృథ్వీరాజ్, ఎంపీటీసీలు ఎండి.రేహాన్, వనం హర్నినిచంద్రశేఖర్, సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహాలు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయక కర్త సూరం దినేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరొద్దీన్‌లు మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో జెల్లా వెంకటేశం, మహమ్మద్ నాసర్, వనం విఠల్, నరసింహ, సాల్వేరు లింగం, లక్ష్మణ్, అబ్రహం, రచ్చ యాదగిరి, బషీర్, కోట సుధాకర్, మహబూబ్‌అలీ, గురుకు శివ, శంకరయ్య, మోటె క్రాంతి, గొలుసుల ప్రసాద్, ప్రవీణ్, ఇంతియాజ్, సందీప్, రిజ్వాన్, మహేష్, స్వామి, ధృవ తదితరులు పాల్గొన్నారు.

## జహంగీర్ గెలుపుతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం

ప్రజాపక్షం/మోత్కూర్ : భువనగిరి నియోజకవర్గంలో ప్రజలందరికీ వైద్యం విద్య అందాలంటే సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. సోమవారం మోత్కూర్ మండలం ముశిపట్ల గ్రామంలో, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పాటి శ్రీనివాస్ రెడ్డి, పిట్టల చంద్రయ్య, పైళ్ల రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను సన్మానించిన ప్రభుత్వ విప్



ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) : ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండల కేంద్రానికి చెందిన పాశం దక్షిత(10/10), నోముల లోహిత(9.5/10), రాచమల్ల బాలాజీ (9.0/10)లను ఆలేరు ఎంఎల్‌ఎ, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత చదువులు అభ్యసించాలని, తల్లి దండ్రులకు, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలను తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు, ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి, కట్టెకోల హన్మంతు గౌడ్, ఓబిసి మండల అధ్యక్షుడు బత్తిని ఉప్పలయ్య గౌడ్, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నాగేష్,తండ శ్రీశైలం,బాషబోయిన పాపయ్య, పర్వల అంజయ్య,మామిడి మోహన్ రెడ్డి,ఆత్మకూర్ టౌన్ ప్రెసిడెంట్ పోతగాని మల్లేష్, పిఏసిఎస్ డైరెక్టర్ నోముల వెంకటరెడ్డి, పాశం అనంతరెడ్డి, వెంకట్రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు మొలుగూరి రాజు, చిత్తార్ల అనిల్,గడ్డం హరీష్,దీగోజు భరత్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జా ప్రయత్నంలో స్మశానవాటిక

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : భూదాన్ పోచంపల్లి మార్కండేయ నగర కాలనీ పరిధిలో ఉన్న స్మశాన వాటిక కబ్జా చేసే ప్రయత్నం జరుగుతుందని మార్కండేయ నగర్ కాలనీవాసులు పోలీస్ స్టేషన్లో సోమవారం ఫిర్యాదు చేశారు. 40 సంవత్సరాల క్రితం సర్వే నెంబర్ 1006/అ,1006/ఆలో ఉన్న భూమిని స్మశాన వాటికకు కేటాయించారు. పోచంపల్లికి సంబంధించిన ప్రజల దహన సంస్కారాలు జరుగుతూ ఉన్నాయి. ఇప్పుడీ భూమిలో గుర్తు తెలియని వ్యక్తులు మట్టి కుప్పలు పోసి అన్యాక్రాంతానికి పాల్పడుతున్నట్లు అధికారులకు విన్నవించుకున్న చర్యలు తీసుకోవడం లేదని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇప్పటికే ప్రజలకు అనువైన సరిపడా స్మశాన వాటిక కరువైందీ పట్టణంలో ఈ కొద్దిపాటి స్మశానవాటిక కూడా అన్యాక్రాంతమైతే దహన సంస్కారాలకు స్థలం కరువై ప్రశ్నార్థకంగా మారుతుందనీ ఆందోళన చెందుతున్నారు పట్టణ వాసులు.

## రఘువీర్‌రెడ్డిని గెలిపించుకుందాం : ఎంఎల్ఎ



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** మన నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని దేశంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం అని పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని చౌరస్తాలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో దేవరకొండ ఎంఎల్ఎ నేనావత్ బాలునాయక్ మండల ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రఘువీర్‌రెడ్డికి మండలం నుండి అధిక మెజార్టీ ఇచ్చినట్లయితే నేను , రఘువీర్‌రెడ్డి ఇద్దరం కలిసి రామ లక్ష్మణుల లాగా దేవరకొండ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. మాజీ సిఎల్పి నేత కుందూరు జానారెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలో వచ్చి తెలంగాణను ఏమాత్రం అభివృద్ధి చేయలేదని అన్నారు. బిజెపి ప్రభుత్వం కులాలు, మతాల పేర్లు చెబుతూ ఓట్లు అడగడమే తప్ప దేశ ప్రజలకు చేసిన మేలు ఏ మాత్రం లేదు అని అన్నారు. ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, దళితులకు మూడు ఎకరాలు, డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వని భారస పార్టీకి కాంగ్రెస్‌ను ప్రశ్నించే హక్కు లేదని అన్నారు. తనను గెలిపిస్తే నక్కల గండి ప్రాజెక్టు, డిండి ఎత్తిపోతల, పెండ్లిపాకుల రిజర్వాయర్లను పూర్తి చేస్తానని మండల ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు శంకర్‌నాయక్, ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ ఎంఎ. సిరాజ్‌ఖాన్, పిసిసి సభ్యులు డా. వేణుధర్‌రెడ్డి,వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గందం సురేష్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్‌రెడ్డి, సహాయ కార్యదర్శి శేఖరా చారి, సిపిఐ ఎం నాయకులు కంబాల పల్లి ఆనంద్, టీజీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు కర్నకంటి కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం



**ప్రజాపక్షం / మాడుగులపల్లి :** నాగార్జునసాగర్ నియోజకవర్గం కన్నెకల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పార్లమెంటు అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న ఆరు గ్యారెంటీలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండేటి శంకర్, గంటెకంపు చలమంద, కటికం చెన్నయ, అనిల్ రెడ్డి, కాటేపల్లి సతీష్, పగిళ్ల వెంకన్న, కందుల అంజి స్వామి, తండు సైదులు, చిలక రాజు గోపాల్, శ్రీరాములు,కోటేష్, పెద్దలింగయ్య, వెంకన్న, రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి




**ప్రజాపక్షం/యాదాద్రి :** అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఏ కృష్ణన్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఓటరు చైతన్యం కోసం స్వీప్ ప్రచార కార్యక్రమం సోమవారం యాదగిరిగుట్ట మండలం వంగపల్లిలోని అపికేమ్ కెమికల్ ఫ్యాక్టరీ ఇండస్ట్రియల్ వర్కర్స్‌తో ఓటు హక్కుపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఓటర్లను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు విలువైనదని తప్పకుండా అర్హులైన వారందరూ తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమం లో అడిషనల్ డి.ఆర్.డి.ఓ శ్రీనివాస్, అసిస్టెంట్ డైరెక్టర్ ఇండస్ట్రీస్ డిపార్ట్మెంట్ భారతి, అపికెమ్ ఇండస్ట్రీ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు బిగ్ షాక్



**ప్రజాపక్షం/నల్లగొండ :** నల్లగొండ పిఏసిఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు సోమవారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన ఆలకుంట్ల నాగరత్నం రాజుకు హస్తం కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో 18 వ వార్డు కౌన్సిలర్ గడిగ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పల్ రెడ్డి వెంకట్ రెడ్డి, గుండగోని యాదయ్య, ఆలకుంట్ల నాగరాజు, ఈసం లింగయ్య, వెంకట్ రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యాలయానికి పర్మిషన్ లేదు

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల కేంద్రంలో శ్రీ చైతన్య విద్యాలయం పేరిట ప్రచారం చేయడం మరియు అడ్మిషన్లు జరుపుతున్నట్లుగా మండల విద్యాశాఖ, వలిగొండకు తల్లి దండ్రులు ఫిర్యాదు చేశారని, శ్రీచైతన్య విద్యాలయం పేరు గల విద్యా సంస్థకు జిల్లా విద్యా శాఖ నుండి ఎటువంటి అనుమతులు లేవని తెలిపారు. అందువలన విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు 'శ్రీ చైతన్య విద్యాలయం పేరిట గల పాఠశాలలో ఎటువంటి అడ్మిషన్లు తీసుకోవద్దని తెలిపారు.

## పొడిచేడులో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



**ప్రజాపక్షం/మోత్కూర్ :** భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మోత్కూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వంగల సత్యనారాయణ ఆధ్వర్యంలో పొడిచేడు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చెరువు కట్ట దగ్గర ఉపాధి హామీ కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వల్లందాసు ధనమ్మ, నాయకులు దేండే యాదగిరి,రచ్చ శివ ,సైదులు,రామ నర్సయ్య,లింగమ్మ,విజయ లక్ష్మీ ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య పరీక్షలు




**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** పివిఆర్ స్మార్ట్ ఫార్మసీ, క్లినిక్ వారి పద్మ సాయి డెంటల్ ఆధ్వర్యంలో సోమవారం చీకటిమామిడి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.గ్రామంలో వందమందికి పైగా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఇందులో 40 మందికి ఉచిత మాత్ర పరీక్షలు 15 మందికి ఉచిత కంటి ఆపరేషన్ కొరకు పరీక్షలు నిర్వహించారు.ప్రైవేట్ ఆప్టికల్స్,హిమాద్ జాప్ లయన్స్ క్లబ్ కాప్రా వారి ఉచిత వైద్య పరీక్షలు శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ దినేష్, అనిల్, విజయ్ కుమార్, శ్రీదేవి, తిరుమల యూత్ సభ్యులు బాను, శ్రీధర్, బాల కృష్ణ, తదితరులు డాక్టర్లు యువకులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు చల్లని నీరు పంపిణీ



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** ఎండాకాలంలో కాలు బయటపెట్టలేని విధంగా ఎండలు ఉగ్రరూపం దాల్చుతున్నాయి. గ్రామ వాసిగా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న తుర్కపల్లి గ్రామ కూలీలకు దాహం తీర్చేందుకు తనవంతు సహాయంగా దొంకెన రాజు గౌడ్ నేటి నుంచి వేసవికాలం పూర్తి అయ్యే వరకు కూలీలకు చల్లటి త్రాగునీరు అందిస్తానని తెలిపారు. చల్లటి మంచి నీరు అందచేసిన సందర్భంగా ఉపాధి కూలీలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వేణు, సోమల్ల శంకరయ్య, కోట విజయ్,అప్పన్న,తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతోనే ప్రజల దాహార్తిని తీరుస్తున్నాం



**ప్రజాపక్షం/మునగాల :** దాతల సహకారంతోనే ప్రజల దాహార్తిని తీరుస్తున్నామని యశోద ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల రుక్మారావు అన్నారు. సోమవారం మండలంలోని బరాకత్‌గూడెం గ్రామంలో యశోద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో దాత కుమ్మరి వెంకన్న సహకారంతో ప్రజలకు మజ్జిగను పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఓరుగంటి రవి,చల్ల గురవయ్య, ఆ రేంపి గోలి పూర్ణ, శంకర్, షేక్ రంజాన్, గాలిమిషన్ సత్యం, దోమల అంజయ్య పాల్గొన్నారు.

## ఓటరు ప్రలోభాలకు గురికావద్దు

**ప్రజాపక్షం/తిరుమలగిరి :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు ఏలాంటి ప్రలోభాలకు గురి కావద్దని, స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్ఐ జూకురు సైదులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకోవాలని పోలీస్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రలోభాలకు లోను కావద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ వెంకట్ రెడ్డి, సిఐఎస్ఎఫ్ ఫోర్సు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## 9న యాదగిరిగుట్టలో కెటిఆర్ పర్యటన

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ నెల 9న యాదగిరిగుట్టలో పర్యటించనున్నారని మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. భువనగిరి లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరుతూ నిర్వహించే బైక్ ర్యాలీలో ఆయన పాల్గొంటారని తెలిపారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి కేటీఆర్ కార్నర్ మీటింగ్‌లో ప్రసంగిస్తారని చెప్పారు. కేటీఆర్‌తో పాటుగా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిలతో పాటుగా ముఖ్య నేతలు హాజరవుతారని ప్రచార కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## రూ.3 లక్షలు సీజ్

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** పార్లమెంటు జనరల్ ఎలక్షన్ 2024 సందర్భంగా వాహనాలను తనిఖీ చేయగా ఎలాంటి ఆధారాలు లేకుండా వివిధ వ్యక్తుల వద్ద రూ.3 లక్షల 20 వేల రూపాయలు దొరకగా అట్టి డబ్బులకు ఎలాంటి ఆధారాలు చూపనందున డబ్బులు పట్టుకున్నట్లు నార్కట్‌పల్లి ఎస్ఐ ఎన్. అంతిరెడ్డి తెలిపారు.

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు



**ప్రజాపక్షం/నల్లగొండ :** కాంగ్రెస్ పార్టీలో పాత,కొత్త అనే తారతమ్యం లేకుండా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో ఐక్యంగా పనిచేయాలని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. నల్లగొండ పట్టణంలోని 1వ వార్డు పానగల్ కు చెందిన 40 మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సోమవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి క్యాంప్ కార్యాలయంలో కౌన్సిలర్ ఆలకుంట్ల మోహన్ బాబు ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి హస్తం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారంతా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో ఏ కార్యక్రమం ఇచ్చిన విజయవంతం చేయాలని అన్నారు. పార్టీలోని ప్రతి ఒక్కరు ఐక్యంగా ఉండి పనిచేస్తేనే పార్టీ పటిష్టంగా ఉంటుందని పేర్కొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్గొండ పట్టణంలోని అన్ని వార్డులను అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అందుతాయని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో రఘువీర్ రెడ్డికి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా పనిచేయాలని కోరారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, పానగల్ కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో పాడి గేదెలు మృతి



**ప్రజాపక్షం /వేములపల్లి :** విద్యుత్ ఘాతానికిగురై రెండు పాడి గేదెలు మృతి చెందిన సంఘటన సోమవారం వేములపల్లి మండలంలోని తిమ్మారెడ్డి గూడెం గ్రామంలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం చింతరెడ్డి సైది రెడ్డి, లేకి రెడ్డి మంగమ్మల పాడి గేదెలు ఇంటి నుంచి రోజూవారీగా మేతకు గ్రామ సమీపంలోని పొలాల్లోకి వెళ్ళాయి. రెండు పాడి గేదెలు మేత వేసుకుంటూ వెళుతున్న క్రమంలో పొలం గట్టు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభానికి సపోర్టుగా ఉన్న తీగను తాకడంతో విద్యుత్తు ఘాతానికి గురై రెండు పాడి గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. మృతి చెందిన పాడి గేదెలు ఒక్కొక్కటి సుమారు40 వేల రూపాయల వరకు ఉంటాయని పాడిపై ఆధారపడి జీవిస్తున్న తమకు ప్రభుత్వము ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# మతోన్మాద బిజెపిని ఓడించి, కాంగ్రెస్‌ను గెలిపించండి

**ప్రజాపక్షం/మోత్కూర్ :** భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ రాజకీయ అవకాశవాది అని జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ గౌడ్ అన్నారు. సోమవారం ప్రకటన ద్వారా విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ రిజర్వేషన్ల వ్యతిరేక వ్యతిరేకంగా తన విధానాల అవలంబిస్తుందని అన్నారు. కార్పొరేట్లకు ప్రజాధనాన్ని దోచిపెడుతున్న ప్రధాని మోడీ ప్రభుత్వం గద్దె దించాలని కోరారు. బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య రాజకీయ అవకాశవాదని,అందుకే బిజెపిలో చేరారని ఆరోపించారు. గౌడ కులస్తులకు ఆయన చేసినది ఏమీ లేదని, ఎలక్షన్ వస్తే ఆయనకు ప్రజలు గుర్తుకొస్తారని అన్నారు. అవినీతి బిఆర్ఎస్ పార్టీని పాతర వేయాలని కోరారు. చామల గెలుపుతో సిరిసిల్లకు ధీటుగా తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుచుకోవచ్చన్నారు. బిజెపి, బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మడం లేదన్నారు. ప్రజాస్వామిక విధానాలను అమలు చేసే కాంగ్రెసును ప్రజలు గెలిపించి, స్థిరమైన పాలనకు మద్దతుగా నిలవాలని కోరారు. కిరణ్ కుమార్ రెడ్డి ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే నాయకుడన్నారు. బూర నర్సయ్య పదవిలో ఉంటే హైదరాబాద్, ఢిల్లీ తప్ప ఎన్నడు ప్రజల మధ్యకు వచ్చింది లేదని, ఎన్నికలు వచ్చినప్పుడే ప్రజలు ఎలా గుర్తొస్తారని, ప్రశ్నించారు. ఇలాంటి నాయకునికి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలన్నారు. బిజెపి పార్టీ ఉపాధి హామీ, కులపరమైన రిజర్వేషన్లను తీసివేయాలని చూస్తుందన్నారు.



రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో, అవినీతి పాలన చేసిన బిఆర్ఎస్ ను , మతోన్మాద బిజెపి పార్టీని ఓడించి, కాంగ్రెస్కు పట్టం కట్టాలని కోరారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ నుండి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే బడుగు బలహీన వర్గాల ప్రజల కష్టాలు తీరుతాయన్నారు.

## ప్రశ్నించే గొంతుకను పార్లమెంట్‌కు పంపాలి

**ప్రజాపక్షం/తిరుమలగిరి :** భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై పార్లమెంట్ సమావేశాల్లో ప్రశ్నించే గొంతుక సిపిఎం ఎంపి అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని జలాల్‌పురం, రాఘవపురం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడి పదేళ్ళ పాలనలో బూటకపు వాగ్దానాలతో ప్రజలను మోసం చేశారని చెప్పారు. దళిత, గిరిజన, ఆదివాసులపై ఉక్కుపాదం మోపడం, దళిత మహిళలకు రక్షణ లేకుండా హత్యలు, అత్యాచారాలు చేసిన వారిని శిక్షించడంలో మతోన్మాద బిజెపి పూర్తిగా విఫలమైందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి సిపిఎం సుత్తికొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య, కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు కొమ్ము విజయ్ కుమార్, రాంబాబు, కడెం లింగయ్య, సోమయ్య, నాగార్జున, భిక్షమాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఈదురుగాలులులకు ఒరిగిన విద్యుత్ స్తంభాలు



**ప్రజాపక్షం/తిరుమలగిరి :** తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఆదివారం సాయంత్రం ఈదురు గాలులతో కురిసిన వర్షానికి విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకొరిగాయి. దీంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. మాలిపురం, తాటిపాములతో పాటు 11వ వార్డులో విద్యుత్ స్తంభాలు నేలకు ఒరిగిందని విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ప్రమాదం తప్పింది. స్తంభాలను సరి చేసి విద్యుత్‌ను పునరుద్ధరించాలని ప్రజలు కోరారు.

## భువనగిరి, నల్లగొండలో కాంగ్రెస్ విజయం ఖాయం

**ప్రజాపక్షం/చండూరు :** రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి, నల్లగొండ పార్లమెంట్ స్థానాలలో కాంగ్రెస్ జెండా ఎగురడం ఖాయం అని నల్లగొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మేకల సాగర్ రెడ్డి అన్నారు. సోమవారం చండూరు మండల కేంద్రంలో సేవాదళ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సాగర్‌రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ జెండా ఎగురువేయడం తో పాటు రాహుల్ గాంధజీ భావి భారత ప్రధానమంత్రి అవుతాడని ధీమా వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాల కాలంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందిందని అన్నారు. కేవలం కార్పోరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ దేశ సంపదను వారి చేతుల్లో పెట్టిందని అన్నారు. నిత్యవసర సరుకుల ధరలు , పెట్రోల్ , డీజిల్ ధరలు పెంచి పేద ప్రజలపై పెను భారం మోపిందని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో కెసిఆర్ తెలంగాణను ఆర్థికంగా సర్వనాశనం చేశారని విమర్శించారు. బిజెపికి బిఆర్ఎస్ బిటీం అని దేనికి ఓటు వేసిన అది బిజెపికే వెళ్లుతుందని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గెలించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. భువనగిరిలో చామల కిరణ్ కుమార్ రెడ్డి, నల్లగొండలో కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపులో జిల్లా సేవాదళ్ ఆద్వర్యంలో ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నట్లు సాగర్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పార్లమెంట్ ఇంన్‌చార్జీ పిట్టాల బాలరాజు, పారల్మెంట్ కో ఇన్‌చార్జీ శకుంతలరెడ్డి, ప్రమీల, బాలరాజు, ఆకుల పరమేశ్వరీ, వేణుగోపాల్‌రెడ్డి, బాలు, మహ్మద్ ఇమ్రాన్, అశోక్ , నాయక్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లేశంను గెలిపించాలని ప్రచారం

**ప్రజాపక్షం/తిరుమలగిరి :** పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ భువనగిరి ఎంపి అభ్యర్థి క్యామా మల్లేశంను గెలిపించాలని సోమవారం మండలంలోని వెలిశాల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆదేశాలతో మండల నాయకులు ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునంద్ రెడ్డి, బిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షులు కల్లెట్లపల్లి శోభన్ బాబు, నాయకులు దూపాటి రవీందర్, కొమ్మినేని సతీష్ కుమార్, యాకుబ్ నాయక్, సురేందర్, తెడ్డు భాస్కర్, పొన్నం వెంకన్న, మాజీ సర్పంచ్‌లు ఆకుల వీరయ్య, రవి నాయక్, దేవా నాయక్, కోఆప్షన్ సభ్యులు మౌలానా, కొమ్ము భిక్షం, నాగరాజు, సికిందర్ నాయక్, సూరి గౌడ్, స్టాలిన్, మంగు నాయక్, సతీష్ తదితరులు ఉన్నారు.

## మల్లేష్ గెలుపు కోసం మాజీ ఎంఎల్ఎ ప్రచారం

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** భువనగిరి బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి క్యామా మల్లేష్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారంలో భాగంగా సోమవారం చెర్వుగట్టు గ్రామంలో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నకిరేకల్ మాజీ ఎంఎల్‌ఏ చిరుమర్తి లింగయ్య,నల్లగొండ జిల్లా గ్రంధాలయం మాజీ చైర్మన్ రెగట్టే మల్లిఖార్జున్ రెడ్డి డోర్ టు డోర్ ప్రచార నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెర్వుగట్టు సర్పంచ్ మల్గా బాల కృష్ణ, ఎంపిటిసి మేకల రాజిరెడ్డి, దేవస్థాన మాజీ ధర్మకర్తలు, చెర్వుగట్టు మాజీ వార్డు సభ్యులు,పార్టీ కార్యకర్తలు గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## రఘువీర్‌రెడ్డి గెలుపుకై సైనికుల్లా పని చేయాలి



**ప్రజాపక్షం/ సూర్యా- పేటటౌన్ :** నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని రాష్ట్ర టూరిజం కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో పెన్‌పహాడ్ మండలం మాచారం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, ఇమాంపేట గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు కుంచం అంజయ్యతో పాటు సుమారు 300 మంది నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్, బిజెపిలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఆయన కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు అండగా ఉండి కంటికి రెప్పలా కాపాడుకుంటానని చెప్పారు. పార్టీలో చేరిన వారిలో రాజేశ్వరిశ్రీనివాస్, చింతరెడ్డి మధు, రాజేష్, వెంకన్న, విజయ, సాయిలు, దేవలింగం, యాదయ్య, శ్రీశైలం, సైదమ్మలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షఫిఉల్లా, వెలుగు వెంకన్న, నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, గట్టు శ్రీనివాస్, ధరావత్ వెంకన్న నాయక్, జ్యోతి కరుణాకర్, బైరబోయిన శ్రీనివాస్, వల్దాస్ దేవేందర్, స్వామి నాయుడు, ధారోజు జానకిరాములు, దొంతిరెడ్డి సైదిరెడ్డి, భాస్కర్ నాయక్, ధర్మా నాయక్, ప్రభాకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఇవిఎం కమిషనింగ్ ప్రక్రియ పారదర్శకంగా చేయాలి



**ప్రజాపక్షం/కలెక్టరేట్ :** లోకసభ ఎన్నికల సందర్భంగా ఈవిఎం కమిషనింగ్ (బ్యాలెట్ పేపర్ అనుసంధానం) ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సూర్యాపేట నియోజకవర్గానికి సంబంధించిన ఈవిఎం కమిషనింగ్, మాక్ పోల్ విధాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల సంఘం నిబంధనతో ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియ, మాక్ పోలింగ్ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ వేణుమాధవ్, తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, కృష్ణయ్య, మహేందర్ రెడ్డి, పి వెంకటేశ్వర్లు, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి చేరికలు



**ప్రజాపక్షం /నార్కట్‌పల్లి :** మండలంలోని కొండపాకగూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పథకాలకు ఆకర్షితులై గ్రామం నుండి మాజీ సర్పంచ్ తో సహా పలువురు ఎంఎల్ఏ వేముల వీరేశం ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. కొండపాకని గూడెం మాజీ సర్పంచ్ మల్లేష్ సమక్షంలో దాసరి నరసింహ యాదవ్, మారం చంద్రారెడ్డి,వల్కి భరతయ్య,దాసరి గోపాల్ యాదవ్,జేరిపోతుల చిన్న సత్తయ్య గౌడ్ తదితరులు పార్టీ కండువాను కప్పుకున్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు ఇబ్బందులు కలుగవద్దు

**ప్రజాపక్షం/నల్లగొండ :** ఓటరు ఫసిలిటేషన్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకునేందుకు వచ్చిన ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందనా ఆదేశించారు. సోమవారం ఆమె జిల్లా కేంద్రంలోని కోమటి రెడ్డి ప్రతీక్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫసిలిటేషన్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ప్రక్రియను తనిఖీ చేశారు . పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు వచ్చిన ఉద్యోగులకు అసౌకర్యం కలగకుండా హెల్ప్ డెస్క్ ఏర్పాటు,అవసరమైన టెంటు, కుర్చీలు, అలాగే తాగు నీరు ఏర్పాటు చేయాలన్నారు. ఆమె వెంట పోస్టల్ బ్యాలెట్ జిల్లా నోడల్ అధికారి శ్రీదేవి తదితరులు ఉన్నారు.



## ఈదురు గాలులతో నేలరాలిన మామిడి కాయలు

**ప్రజాపక్షం/అనంతగిరి :** మండలంలో ఆదివారం రాత్రి వచ్చిన ఈదరు గాలులతో పాలవరం గ్రామానికి చెందిన రైతు దొంతగాని వెంకటనారాయణ చెందిన తనకున్న మూడెకరాల మామిడి తోటలో పెద్ద మొత్తంలో మామిడి కాయలు నేలరాలడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతు వెంకటనారాయణ మాట్లాడుతూ వరి పంటలో వచ్చిన నష్టాన్ని మామిడికాయలు అమ్మి వచ్చిన లాభంతో నష్టాన్ని పూడ్చుకుందాము అనుకున్నాని కానీ ఈదురు గాలులు రావడంతో మామిడి కాయలు నేలరాలడంతో తీవ్రనష్టం వాటిల్లిందని వాపోయారు.దీంతో మళ్లీ తాను తీవ్ర అప్పుల్లో కూరుకపోయాయని కన్నీరుమున్నీరు అయ్యాడు. తనను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.